

# ౯ మ్యాపులు - మార్గాలు

షీలా, వాళ్ల అమ్మతో కలిసి అమ్మమ్మ వాళ్ల ఊరికి వెళుతుంది.


షీలా వాళ్ల అమ్మ కింది చిత్రాలు గీసి చూపింది.



షీలా : అమ్మా! పై చిత్రాలు; ఇల్లు యొక్క బయటి రూపాలను మాత్రమే చూపిస్తున్నాయి. కాని, ఇంటిలోపల ఎన్ని గదులు ఉన్నాయి? ఎన్ని కిటికీలు, ఎన్ని ద్వారములు ఉన్నాయో ఎలా తెలుస్తాయి?

అప్పుడు వాళ్ల అమ్మ కింది మ్యాప్‌ని గీసి చూపింది.




SCERT, TELANGANA

మ్యాప్ యొక్క కింది భాగము, ఇంటి యొక్క ముందు భాగాన్ని సూచిస్తుంది. మ్యాప్‌లో వివిధ రకాల గదులు, ద్వారములు, కిటికీలు, చెట్లు, గోడలు గుర్తించబడినాయి.

**ఇవి చేయండి**

మ్యాప్‌ను చూసి కింది వాటికి సమాధానాలు రాయండి.

(అ) పెద్ద గదికి ఎన్ని కిటికీలు ఉన్నాయి?

(ఆ) ఇంటి కుడి ప్రక్కన ఎన్ని చెట్లు ఉన్నాయి?

(ఇ) చిన్న గదికి ఎన్ని ద్వారములు ఉన్నాయి?

(ఈ) ఇచ్చిన గుర్తులకు సరిపడు పేర్లను రాయండి?




__________ __________ __________ __________

(ఉ) ఇంటిలో మొత్తం ఎన్ని గదులు ఉన్నాయి?

**షీలా యొక్క గది**

షీలా తన గది యొక్క మ్యాప్‌ని కింది విధంగా గీసింది. పరిశీలించండి.




ఇలాంటి పటాలను ఫ్లోర్ మ్యాప్‌లు అంటారు.

SCERT, TELANGANA

### ప్రయత్నించండి


1. షీలా గది యొక్క ఫ్లోర్ మ్యాప్‌ను పరిశీలించండి. కింది వస్తువులకు సరిపడు చిహ్నాలు గీయండి.

కుర్చీ మంచము ద్వారము

2. మీ తరగతి గదిని జాగ్రత్తగా పరిశీలించి దాని యొక్క "ఫ్లోర్ మ్యాప్" ని గీయండి. తరగతి ముందు భాగాన్ని మ్యాప్ యొక్క కింది వైపున చూపించండి. మరియు మ్యాప్‌లో నల్లబల్లను, టీచర్ నిలబడిన స్థానాన్ని; పిల్లలు కూర్చున్న స్థానాలను, ద్వారములు మరియు కిటికీలను గుర్తించండి.

### ఇవి చేయండి


1. ఫ్లోర్ మ్యాప్‌కు సరిపడు ఇంటిని గుర్తించండి:



SCERT, TELANGANA

**పాఠశాలకు మార్గం చూపు పటం:**

మనోజ్ అనే విద్యార్థి నూతనంగా పాఠశాలలో చేరినాడు. కాని ఇంటికి వెళ్లే మార్గం అతనికి తెలియదు. కాబట్టి వాళ్ల టీచరు అతనికి సహాయంచేయడానికి కింది మ్యాప్‌ని గీసింది.




**ఇవి చేయండి**


ఖాళీలను నింపడం ద్వారా మనోజ్‌కు పాఠశాల నుండి అతని ఇంటికి గల మార్గంను సూచించడంలో సహాయంచేయండి.

పాఠశాల నుండి బయటకు వచ్చి రోడ్డుపై ______________ వైపు తిరగండి. మళ్లీ నేరుగా కొద్ది దూరం నడిచి మొదటి ______________ వైపు తిరగండి. కొద్ది దూరం నడిస్తే ఒక బావి వస్తుంది. ఇక్కడ ______________ వైపు తిరగండి. కన్పించే మూడవ ఇల్లే మనోజ్ వాళ్ల ఇల్లు.

**ఇవి చేయండి**

ఉత్తరం

పశ్చిమం




తూర్పు

దక్షిణం

1. పై మ్యాపును గమనించండి.

   (అ) మీరు సినిమా సుప్రీం నుండి స్టార్ హోటల్‌కు నడిచి వెళ్లే దారిలో చౌహాన్ రెస్టారెంట్ ఏ వైపున ఉంటుంది?

   (ఆ) షీలా సిల్వర్ జిమ్ వద్ద ఉన్నది. తనకు జిమ్ నుండి వర్ష హాస్పిటల్ ఎమర్జెన్సీ గేటు వద్దకు దారి చూపండి.

SCERT TELANGANA